ఆదివాసీల ఆనందోత్సవం


తాండూర్: తహసీల్దార్ కార్యాలయానికి భారీగా తరలి వచ్చిన ఆదివాసీలు


బెల్లంపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న ఆదివాసీలు


చెన్నూర్‌రూరల్: లింగంపల్లిలో జెండా ఎగురవేస్తూ

కాసిపేట/చెన్నూర్‌రూరల్/బెల్లంపల్లి/చెన్నూర్/తాండూర్/దండేపల్లి/పాతమంచిర్యాల/లక్సెట్టిపేట: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలోని ఆదివాసీలు జెండాలను ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. గిరిజనుల సంప్రదాయం ప్రకారం డోలు వాయిద్యాలు వాయిస్తూ నృత్యాలు చేశారు. చెన్నూర్ మండలంలోని లింగంపల్లి, బెల్లంపల్లి మండలంలోని అంకుశం గ్రామపంచాయతీ పరిధిలోని గోండుగూడ గ్రామాల్లో పోరాట యోధుడు కుమురంభీం చిత్రపటానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించారు. చెన్నూర్‌లో టీడీపీ చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు సంజయ్‌కుమార్ వేడుకల్లో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేశారు. తాండూర్ మండలంలో సమస్యలు తీర్చాలని డిప్యూటీ తహసీల్దార్ మాధవికి వినతి పత్రం అందజేశారు. దండేపల్లిలో అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. మంచిర్యాల జిల్లాలోని రంగపేట గ్రామంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు జెండా ఆవిష్కరించారు. లక్సెట్టిపేట మండల కేంద్రంలో కుమురంభీం విగ్రహానికి పూలమాలలు వేశారు. భీమారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆదివాసీల ఆరాధ్యదైవమైన లక్ష్మీదేవర ప్రతిమలతో ఊరేగింపు నిర్వహించారు.


లక్సెట్టిపేట: భీం విగ్రహం వద్ద..


భీమారం: అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తూ..


పాతమంచిర్యాల: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


చెన్నూర్: తెలంగాణ తల్లి విగ్రహానికి మాల వేస్తూ..


కాసిపేట: సాలెగూడలో..

క్లుప్తంగా

గిరిజన గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి


వినతిపత్రం ఇస్తున్న ప్రజాప్రతినిధులు

కాసిపేట: మంచిర్యాల జిల్లాలో గిరిజన గురుకుల బాలుర, బాలికల పాఠశాలలు ఏర్పాటు చేయాలని మండల ప్రజాప్రతినిధులు, ఆదివాసీ ప్రధాన్ సంఘ సభ్యులు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు విన్నవించారు. బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందచేయగా ఎమ్మెల్యే స్పందించి హామీ ఇచ్చినట్లు తెలిపారు. వైస్ ఎంపీపీ విక్రంరావు, జెడ్పీటీసీ చంద్రయ్య, ఆదివాసీ ప్రధాన్ సంఘ సభ్యులు మడావి రమేష్, కాంతారావు, ముత్యంపల్లి సర్పంచ్ ఆడె బాదు, కోమటిచేను సర్పంచ్ శ్రీనివాస్ ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న రేషన్ డీలర్లు

చెన్నూర్: ప్రభుత్వం రేషన్ డీలర్ల పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తూ డీలర్లకు భద్రత కల్పించిందని రేషన్ డీలర్ల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బండం సత్యనారాయణరెడ్డి అన్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి, భీమారం మండలాల డీలర్లు కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కోటపల్లి మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు గుర్రం తిరుపతి, పోడేటి శ్రీనివాస్, దోమల సురేశ్, పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్: రేషన్ డీలర్లకు ప్రభుత్వం నుంచి 70పైసల కమిషన్ నుంచి 140 పైసలకు పెంచినందుకు రేషన్‌డీలర్లు బుధవారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వంగపల్లి రవీందర్‌రావు, ఉపాధ్యక్షుడు బి.సత్యనారాయణ రెడ్డి, మంచిర్యాల మండల అధ్యక్షుడు ఎండి గౌసొద్దిన్ పాల్గొన్నారు.

చికెన్ బిర్యాణిలో ఈగలు


చికెన్ బిర్యాణిలో ఈగలు వచ్చిన దృశ్యం

మంచిర్యాలటౌన్: మంచిర్యాల పట్టణంలోని స్వాగత్‌గ్రైడ్ హోటల్‌లో బిర్యాణి తినే సమయంలో ఈగలు వచ్చినట్లు బాధితులు బుధవారం ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. జిల్లా కేంద్రానికి చెందిన కె.భూమేశ్, పి.రామస్వామి, ఎం.చంద్రశేఖర్, జె. శ్రీకృష్ణ, పి.రవిచంద్రలు హోటల్‌కు వెళ్లి బిర్యాణి తినే సమయంలో అందులో ఈగలు రాగా, హోటల్ సిబ్బందికి తెలిపారు. వారు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో పాటు స్పందన లేదని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

కాంగ్రెస్‌కు అవకాశం కల్పించాలి


మాట్లాడుతున్న కొక్కిరాల సురేఖ

మంచిర్యాలటౌన్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. జిల్లా కేంద్రంలోని 5వ వార్డులో చున్నంబట్టివాడ, సెవెన్‌హిల్స్ కాలనీ, తిరుమలగిరి కాలనీలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు గడప గడప కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

గృహలక్ష్మి గడువు పెంచాలి

కాసిపేట: గృహలక్ష్మి పథకంలో పట్టా భూములతో సంబంధం లేకుండా మంజూరు చేస్తూ దరఖాస్తు గడువు పెంచాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి అట్కాపురం రమేష్, మండల ఉపాధ్యక్షుడు పులవేని పోశం, నాగరపు ప్రసన్న ఉన్నారు.

చంద్రవెల్లి సహకార సంఘం మాజీ చైర్మన్ మృతి

బెల్లంపల్లి: మండలంలోని బుధాకుర్ధు గ్రామానికి చెందిన చంద్రవెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ దొలకాసి రాజన్న (65) గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకుడు నాతరి స్వామి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

జీపీ కార్మికుల సమ్మె విరమణ


వినతిపత్రాన్ని అందిస్తున్న కార్మికులు

బెల్లంపల్లి: మండలంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెను విరమించారు. రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా 34 రోజుల నుంచి కార్మికులు సమ్మెకు దిగారు. బుధవారం తాత్కాలికంగా సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించి బెల్లంపల్లి ఎంపీడీవో రాజేందర్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్‌లకు వినతిపత్రాలను అందజేశారు. జేఏసీ నాయకులు కె.శ్రీనివాస్, శ్రీనివాస్, డోలే మల్లికార్జున్, కిశోర్, రాంచందర్ పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: 34రోజులుగా పారిశుధ్య కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె బుధవారం విరమించారు.ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డికి విధుల్లో చేర్చుకోవాలని కోరుతూ కార్మికులు వినతిపత్రాన్ని అందజేశారు.

గద్దర్ మరణం తీరని లోటు

కాసిపేట: ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణం ఈ తరానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు, పెద్దనపల్లి సర్పంచ్ వేముల కృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని ధర్మారావుపేటలో గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీటీసీలు పార్వతి మల్లేష్, మెరుగు పద్మశంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోలేటి స్వామి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాకేష్, మాజీ సర్పంచ్‌లు జాడి శంకర్, ప్రభాత్‌రావు, ఓసీసీ కార్మిక సంఘం నాయకులు అన్నం కుమార్, రషీద్, పార్వతి పెద్దన్న ఉన్నారు.

రక్తదాన శిబిరం

చెన్నూర్: పట్టణంలో గోద్రెజ్ కంపెనీ ఆధ్వర్యంలో మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ సహకారంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ఉచితంగా అందజేస్తామన్నారు. గోద్రెజ్ కంపెనీ మేనేజర్ రాఘవేంద్రసింగ్, మల్లికార్జున్, రెడ్ క్రాస్ సొసైటీ వైద్యులు సురేశ్‌బాబు, కాసర్ల రంజిత్ కుమార్, బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు ఉన్నారు.

అర్చక, ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే దివాకర్‌రావు


ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న సంఘం సభ్యులు

మంచిర్యాలఅర్బన్: దేవాదాయ, ధర్మదాయశాఖలో విధులు నిర్వహిస్తున్న అర్చక, ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. బుధవారం విశ్వనాథ ఆలయ కాలక్షేప మండపంలో ఉమ్మడి ఆదిలాబాద్ అర్చక ఉద్యోగులు, దీపధూప నైవేద్యం అర్చక ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అర్చక ఉద్యోగ సంఘం పెండింగ్ సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తానన్నారు. ఈ సందర్భంగా ఏళ్ల తరబడి చేసిన పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని, 2014 కంటే ముందు నుంచి విధులు నిర్వహిస్తున్న ఎలాంటి ఉత్తర్వులు లేక ఓచర్ ద్వారా వేతనం పొందుతున్న వారిని జీఐఏ ద్వారా వేతనాలు ఇప్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. అర్చక, ఉద్యోగ ఐక్యకార్యచరణ సమితి రాష్ట్ర కన్వీనర్ ఉపేందర్ శర్మ, ఉద్యోగ సంఘం అధ్యక్షుడు రమణారావు, గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్, అర్చక సంఘం గౌరవ అధ్యక్షుడు సంగనభట్ల నరిహరశర్మ, అర్చక సంఘం అధ్యక్షుడు విలాస్‌శర్మ పాల్గొన్నారు.

'మున్సిపల్ అభివృద్ధికి పాటుపడుతా'


ఇళ్ల పట్టాలు అందిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపల్ సమగ్రాభివృద్ధికి నిరంతరం పాటుపడుతానని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. బుధవారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. పాత మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వాహనాల పార్కింగ్ షెడ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపాలిటీని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి తగిన రీతిలో కృషి చేస్తున్నారు. ప్రజలకు మౌలిక వసతులు కలిపించడం ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.

ఇళ్లపట్టాల పంపిణీ...

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 76 ప్రకారం దరఖాస్తు చేసుకున్న పుర ప్రజలకు ఇళ్లపట్టాలను ఎమ్మెల్యే చిన్నయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కమిషనర్ కె.సమ్మయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు గెల్లి రాజలింగు, గోసిక రమేష్, సముద్రాల లావణ్య, అశోక్, కో–ఆప్షన్ సభ్యుడు ఏలూరి వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు జిలకర వాసు, ఎలిగేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్రమ పట్టా రద్దు చేయాలని ఫిర్యాదు


వినతిపత్రం అందిస్తున్న ముదిరాజ్ కులస్తులు

చెన్నూర్: చెన్నూర్ పట్టణానికి చెందిన తొమ్మిది మంది నిరుపేద ముదిరాజ్ కులస్తుల భూములను కబ్జా చేసి అక్రమంగా పట్టా చేసుకున్న రైతు సమన్వయ సభ్యుడు నెన్నల భీమయ్యపై కేసు నమోదు చేసి అక్రమ పట్టాలను రద్దు చేయాలని ముదిరాజ్ కులస్తులు ర్యాలీగా వెళ్లి సీఐ వాసుదేవరావు, డిప్యూటి తహసీల్దార్ గోవింద్‌నాయక్‌లకు ఫిర్యాదు, వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు అన్ని సక్రమంగా ఉన్నప్పటికీ పట్టాలు చేసేందుకు తిప్పించుకుంటారని, తొమ్మిది మందికి చెందిన పది ఎకరాలకు పైగా భూమిని కాజేసిన నెన్నల భీమయ్యకు ఎలా పట్టా చేశారని ఆరోపించారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేసి పట్టాను రద్దు చేసి మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నెన్నల సమ్మయ్య, బాధితులు దబ్బెట లక్ష్మి, నెన్నల పోచం, నెన్నల రాజం, నెల్లి బాలరాజు, నెల్లి మల్లయ్య, గొల్కొండ భీమయ్య, నెన్నల చిన్న పోచం, గిరెల్లి మల్లయ్య, వీరికి ఆర్టీఐ సమితి నాయకులు రవికుమార్ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్‌లను శుభ్రంగా ఉంచాలి


తాగునీటిని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

తాండూర్: తాగునీటిని సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంకులను శుభ్రంగా ఉంచుకోవాలని, బ్లీచింగ్ ఫౌడర్‌తో క్లోరినేషన్ చేయాలని బెల్లంపల్లి డివిజన్ పంచాయతీ అధికారి (డీఎల్‌పీవో) ఫణిందర్‌రావు ఆదేశించారు. బుధవారం మండలంలోని కిష్టంపేట, రాజీవ్‌నగర్ గ్రామపంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా గ్రామ పంచాయతీల్లో ఇంటింటికి గ్రామపంచాయతీ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణులకు శుభ్రమైన నీటిని సరఫరా చేయాలన్నారు. నీరు కలుషితం కాకుండా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. మిషన్ భగీరథ మెయిన్‌పైపులైన్ నుంచి ముురుగు సరఫరా అవుతోందని, పంపు ఆపరేటర్లు, స్థానికులు డీఎల్‌పీవో దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కిష్టం పేట గ్రామ పంచాయతీలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, రాజీవ్‌నగర్ సర్పంచ్ క్రిష్టఫర్, పంచాయతీ కార్యదర్శులు తపాస్‌కుమార్, కల్పన, చంద్రమౌళి ఉన్నారు.

పెండింగ్ క్లైమ్‌లను పరిష్కరించాలని ఫిర్యాదు


కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న ప్రశాంత్

బెల్లంపల్లి: బెల్లంపల్లి సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో పెండింగ్‌లోని క్లైమ్‌లను పరిష్కరించాలని బెల్లంపల్లి మండల మేము సైతం ఎడ్యుకేషనల్ రూరల్‌డెవలప్‌మెంట్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లో అదనపు కార్మిక కమిషనర్ గంగాధర్‌కు ఫిర్యాదు చేశారు. దీర్ఘకాలం నుంచి క్లెయిమ్‌లను పరిష్కరించకుండా అసంఘటిత కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎన్నిసార్లు వెళ్లి కార్మికులు అడిగినా శ్రద్ధ పెట్టడం లేదని తెలిపారు. బెల్లంపల్లి సహాయ కార్మిక అధికారి కార్మికులకు అందుబాటులో ఉండటం లేదని, విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. కుమురంభీం జిల్లా కార్మిక కార్యాలయంలో నకిలీ చలాన్లతో పక్కదారి పట్టిన అవినీతి బాగోతంపై తగిన విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మిక అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా చూడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. లేకపోతే ఆందోళనలు చేస్తామని స్పష్టం చేశారు.

అర్ధరాత్రి స్పందించి.. మరమ్మతు చేసి

దండేపల్లి: దండేపల్లి కస్తూర్బా పాఠశాలలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో విద్యుత్ తీగ తెగి సరఫరా నిలిచిపోయింది. దీంతో చీకట్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ సమస్యను పాఠశాల ఎస్వో మంజుల విద్యుత్ లైన్‌మెన్ రామస్వామికి సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించి సహాయకుడు వహీద్‌తో పాఠశాలకు వెళ్లి అర్ధరాత్రి సమయంలో విద్యుత్ మరమ్మతులు చేశారు. సరఫరాను పునరుద్ధరించి విద్యార్థుల ఇబ్బందులు తీర్చారు. దీంతో విద్యుత్ సిబ్బందికి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

తల్లిపాల వారోత్సవాలు


వేములబస్తీలో శ్రీమంతం చేస్తున్న సిబ్బంది

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని వేములబస్తీ, భగత్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణులకు శ్రీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నల్ల శంకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, టీచర్లు సరోజ, స్వరూప, పద్మజ పాల్గొన్నారు.

రోటిగూడ వంతెనకు మోక్షం

- హైలెవల్ వంతెనకు రూ.2కోట్లు మంజూరు
- జీవో విడుదల చేసిన ప్రభుత్వం


ఒర్రెకు ఇరువైపులా నిలిచిన వాహనాలు (ఫైల్)

జన్నారం: దశాబ్దాలుగా మహ్మదబాద్, రోటిగూడ గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు తగ్గనున్నాయి. మహ్మదబాద్ నుంచి రోటిగూడకు వెళ్లే దారిలోని ఒర్రెపై వంతెనకు మోక్షం లభించనుంది. ఈ మేరకు హైలెవల్ వంతెన కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేసినట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ బుధవారం తెలిపారు.

దశాబ్దాలుగా తప్పని తిప్పలు...

జన్నారం మండలం నుంచి రొటిగూడ గ్రామానికి వెళ్లే దారిలోని చిన్న వాగులాంటి ఒర్రె పారుతోంది. గతంలో రోడ్డు వేసే సమయంలో ఒర్రెపై నుంచి పైపులు అమర్చి రోడ్డు వేశారు. అయితే అధిక వర్షాలకు వరదతో ఒర్రె ఉప్పొంగితే రోడ్డుపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. దశాబ్దాలుగా రోటిగూడ గ్రామ ప్రజలు ఈ సమస్యతో సతమతమవుతున్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే రేఖా నాయక్ సీఎం దృష్టికి ఇటీవల తీసుకెళ్లింది. స్పందించిన సీఎం రూ.2కోట్ల నిధులు విడుదల చే యించినట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని ఆమె పేర్కొన్నారు.

మాజీ సైనికులకు సన్మానం


లక్సెట్టిపేట: సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలో బుధవారం క్విట్ ఇండియా ఉద్యమాన్ని గుర్తుచేస్తూ బీజేపీ జాతీయ పార్టీ పిలుపులో భాగంగా మాజీ సైనికులను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముల్కల మల్లారెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు మున్నారాజ్ సిసోడియా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల అశోక్, జిల్లా అధికార ప్రతినిధి తులమధుసూదన్‌రావు, అమిరిశెట్టి మల్లేశ్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు సన్మానం

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని ఇటిక్యాల గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ముల్కల్ల మల్లారెడ్డి మాట్లాడారు. క్విట్ ఇండియా ఉద్యమాన్ని గుర్తు చేస్తూ దేశ వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉజ్జల అనసూయ, నరెందుల శంకరయ్య కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మున్నారాజా సిసోడియా, తమ్మినేని శ్రీనివాస్, అశోక్ వర్దన్, కిషన్, రాజేష్, సతీష్ పాల్గొన్నారు.

భవిత కేంద్రం పరిశీలన


రికార్డులు పరిశీలిస్తున్న సెక్టోరల్ అధికారి చౌదరి

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల జిల్లా కేంద్రంలో భవిత కేంద్రాన్ని బుధవారం జిల్లా సెక్టోరల్ అధికారులు చౌదరి, శ్రీనివాస్ పరిశీలించారు. విద్యార్థులను భవిత సెంటర్‌కు వచ్చేలా చొరవ చూపాలన్నారు. ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. రికార్డులను అప్‌గ్రేడ్ చేసుకోవాలని తెలిపారు. ఐఈఆర్పీలు సృజన, శ్రీలత పాల్గొన్నారు.

అశోక్ యాదవ్‌కు సన్మానం

పాతమంచిర్యాల: సోషల్ సర్వీస్‌లో ఇంటర్నేషనల్ ఏషియన్ అకాడమి యూనివర్సిటీ అశోక్‌యాదవ్‌కు డాక్టరేట్ ఇచ్చిన సందర్భంగా బుధవారం జిల్లా సహకార సంఘం కార్యాలయంలో డీసీవో బి.కృష్ణ సన్మానించారు. ఈ సందర్భంగా డీసీవో మాట్లాడుతూ అశోక్ యాదవ్ చేసిన సామాజిక సేవలకు డాక్టరేట్ రావడం హర్షదాయకమని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు శ్రీదేవి, రవీందర్‌రావు, భీమారం గ్రామ యాదవ సంఘం అధ్యక్షురాలు కళ, ప్రధాన కార్యదర్శి కాల్వ లక్ష్మి పాల్గొన్నారు.

ఆటోల తనిఖీ

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీలో బుధవారం ఆటోరిక్షాల తనిఖీ లు చేపట్టారు. జిల్లా రవా ణా అధికారి వివేకానందరెడ్డి ఆధ్వర్యంలో ఆటో రిక్షాలను ఆర్టీఏ అధికారులు తనిఖీ చేశారు. పత్రాలు లేకుండా సంచారం చేస్తు న్న ఆటోలకు కేసులు రాసి తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.